ప్రజాశక్తి

శుక్రవారం 12 ఏప్రిల్ 2024 — 8 పేజీలు

ఎన్‌టిఆర్ — కృష్ణా

విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రార్ధనలు చేస్తున్న ముస్లిములు



వార్తలు లోపలి పేజీల్లో

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

నేడు 'ప్రజాస్వామ్యం - కార్పొరేట్లు - ఎన్నికల బాండ్లు'పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ : మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త, స్వాతంత్ర్య సమరయోధులు మాకినేని బసవపున్నయ్య 32వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు నగరంలోని బాలోత్సవ భవన్ రెండో అంతస్తులో సదస్సు జరుగుతుంది. "ప్రజాస్వామ్యం – కార్పొరేట్లు – ఎన్నికల బాండ్లు" అంశంపై జరిగే ఈ సదస్సులో ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ ఉపన్యసిస్తారు. ఎంబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు అధ్యక్షతన జరిగే ఈ సదస్సులో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

పూలే చిత్రపటం వద్ద ఘన నివాళులర్పిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

గొప్ప సాంఘిక సంస్కర్త పూలే

జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : సాంఘిక సంస్కర్తగా మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు చాలా గొప్పవని, మహిళల విద్య, సామాజిక న్యాయం కోసం ఆయన ఎనలేని కషి చేశారని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం (మిగతా 2లో)

బందరు ఫిషింగ్ హార్బర్

తరచి తరచి చూసి...

- దశాబ్దకాలంలో ప్రభుత్వాల పనితీరుపై ఓటర్ల బేరీజు
- పారిశ్రామిక పురోగతి, కీలక ప్రాజెక్టులపై చర్చ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు రాజకీయపార్టీలు సిద్ధమయ్యాయి. నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించడంతో కృష్ణాజిల్లాలో ప్రచారం జోరందుకుంది. ఈనేపథ్యంలోనే రాష్ట్ర విభజన తర్వాత రెండు ప్రధాన పార్టీల పాలనాకాలంలో సాధించిన ప్రగతిపై ప్రజలు చర్చించుకుంటున్నారు. తరచి తరచి చూసి రాజకీయ చైతన్యవంతమైన జిల్లా ప్రజలు ఎన్నికల్లో సరైన తీర్పు ఇవ్వనున్నారు.

దశాబ్దకాలంగా విభజిత రాష్ట్రాన్ని పాలించిన వైసిపి, టిడిపి రెండు ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు జిల్లా పారిశ్రామిక పురోగతికి దోహదపడలేదు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ముందున్న కృష్ణాజిల్లా పారిశ్రామిక పురోగతి సాధించడానికి రెండు ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వలేదు. వైసిపి ప్రభుత్వ హయాంలో చల్లపల్లి మండలం లక్ష్మీపురంలోని కెసిపి చక్కర కర్మాగారం, టిడిపి హయాంలో హనుమాన్ జంక్షన్‌లోని షుగర్ ఫ్యాక్టరీ

మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్

మూతపడ్డాయి. పారిశ్రామిక వృద్ధికి జిల్లాలో బాటలు వేస్తామని చెబుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో బాపులపాడు మండలం మల్లవల్లిలో 1200 ఎకరాల్లో మెగా ఇండస్ట్రియల్ పార్కును, గన్నవరం మండలం వీరపనేనిగూడెంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేశారు. పారిశ్రామిక సంస్థలకు కారుచౌకగా రాయితీపై (మిగతా 2లో)

హరినాథ్‌రెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సిలు కె.ఎస్.లక్ష్మణరావు, మొండితోక అరుణ్‌కుమార్, పాడే మోస్తున్న యుటిఎఫ్ నేతలు ఎస్‌పి.మనోహర్ కుమార్, కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య తదితరులు; అంతర్‌చిత్రంలో హనినాథ్ రెడ్డి (పాతచిత్రం)

యుటిఎఫ్ రాష్ట్ర నేత హరినాథ్ రెడ్డి మృతి

ఎంఎల్‌సిలు, యుటిఎఫ్ నేతలు, ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి - నందిగామ : యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పాల్వాయి శ్రీనివాస హరినాథ్ రెడ్డి (57) బుధవారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన భౌతికకాయాన్ని గురువారం ఉదయం నందిగామకు తీసుకువచ్చారు. పట్టణంలోని 13వ వార్డులోని ఆయన నివాసం వద్ద ఉంచిన హరినాథ్‌రెడ్డి భౌతికకాయాన్ని ఉంచారు. హరినాథ్‌రెడ్డి నందిగామ ప్రాంతంలో యుటిఎఫ్ విస్తరణకు కృషి చేశారు. అక్కడ (మిగతా 2లో)

కొలికపూడి వద్దు...శ్రీదేవికి ఇవ్వండి...

చంద్రబాబు నివాసం వద్ద టిడిపి శ్రేణుల నిరసన

వార్త 2లో

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఉద్యోగ అవకాశాలు

విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు
కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

విద్యార్హత: ఇంటర్, ఆ పైన..

విలేకరులు కావాల్సిన కేంద్రాలు:

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరంలో నాలుగు ఖాళీలు
- విజయవాడ రూరల్
- జి.కొండూరు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- పామర్రు
- నాగాయలంక
- గూడూరు
- కృత్తివెన్ను
- నందివాడ

ప్రాథమిక అర్హతలు :
- తెలుగులో స్పష్టంగా రాయగల నైపుణ్యం
- జిల్లా, రాష్ట్ర రాజకీయాలపై ప్రాథమిక అవగాహన
- కంప్యూటర్ తెలుగు టైపింగ్
- ఏదైనా తెలుగు పత్రికలో ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత..

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
అరవింద హైస్కూల్ వద్ద, తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

భారీగా సొత్తు స్వాధీనం

ఎన్నికల షెడ్యూల్ తర్వాత రూ.6.74 కోట్లు సీజ్

ప్రజాశక్తి - విజయవాడ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత జిల్లాలో ఇప్పటి వరకు రూ.6.74 కోట్ల విలువైన సొత్తును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీనిలో నగదుతోపాటు మద్యం, మత్తు పదార్థాలు, విలువైన వస్తువులు, ఉచితాలు తదితరాలు ఉన్నాయి. రూ.3.01 కోట్ల నగదు, రూ.92.56 లక్షల విలువైన 19,233 లీటర్ల మద్యం, రూ.5.91 లక్షల విలువైన 58,401 గ్రాముల మత్తు పదార్థాలు, రూ.2.32 కోట్ల విలువైన 7,758 గ్రాముల లోహాలు, రూ.6.43 లక్షల విలువైన 132 ఉచితాలు వీటిలో ఉన్నాయి. జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించి రూ.1.13 కోట్ల మేర సీజర్లు జరిగాయి. అలాగే మైలవరం నియోజకవర్గంలో రూ.35.62 లక్షలు, నందిగామలో రూ.18.33 లక్షలు, తిరువూరులో రూ.84.57 లక్షలు, విజయవాడ సెంట్రల్‌లో రూ.2.75 కోట్లు, విజయవాడ తూర్పులో రూ.64.12 లక్షలు, విజయవాడ పశ్చిమలో రూ.82.44 లక్షల మేర అధికారులు స్వాధీనం చేసుకఉన్నారు. ఈ మేరకు ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

15వ డివిజన్ అభివృద్ధికి దేవినేని అవినాష్ కృషి

ఎన్నికల ప్రచారం డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ

ప్రజాశక్తి-విజయవాడ : వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపి తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి దేవినేని అవినాష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 15వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ పిలుపునిచ్చారు. తద్వారా రామలింగేశ్వర నగర్ అభివద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అవినాష్‌కు మద్దతుగా గురువారం 15వ డివిజన్లోని వివిధ కాలనీల్లో పర్యటించి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమం, అభివద్ధి పథకాలను ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు.

కొలికపూడి వద్దు...శ్రీదేవికి ఇవ్వండి...

చంద్రబాబు నివాసం వద్ద టిడిపి శ్రేణుల నిరసన

విజయవాడ ఎంపి అభ్యర్థి చిన్నికి తిరువూరు నేతల వినతి

ప్రజాశక్తి - తిరువూరు : తెలుగుదేశం పార్టీ తిరువూరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించిన కొలికపూడి శ్రీనివాసరావును తొలగించాలని ఆపార్టీకి చెందిన కొంతమంది నేతలు, 100 మంది మహిళలతో కలిసి వెళ్లి విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)కి గురువారం వినతిపత్రం అందజేశారు. విజయవాడలోని చిన్ని కార్యాలయంలో ఆయనను కలిసి కొలికపూడి స్థానంలో ఉండవల్లి శ్రీదేవికి టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దకు వెళ్లి ఆందోళన చేశారు. కొలికపూడి వైఖరి సరిగాలేదని, తన ప్రచారానికి నాయకులు, కార్యకర్తలు రావద్దని చెబుతున్నారని చిన్ని ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తిరువూరు నియోజవర్గంలో ఆర్యవైశ్యులు ప్రముఖంగా ఉన్నారని, వారు భయపడేవిధంగా కొలికపూడి వ్యాఖ్యలు ఉంటున్నాయని చెప్పారు. ఆయనకే గనుక టికెట్ ఇస్తే మరోసారి తిరువూరులో టిడిపి ఓటమి ఖాయం అవుతుందని హెచ్చరించారు. నాలుగు పర్యాయాలుగా పార్టీ ఓటమితో తాము అనేక ఇబ్బందులు

పడుతున్నామని, ఈసారైనా సరైన వ్యక్తికి టికెట్ ఇవ్వాలని టిడిపి నాయకులు సిరికొండ ప్రసాద్, మోరంపూడి రవి, డేవిడ్, నల్లగొర్ల బద్రి తదితరులు కేశినేని చిన్నికి మొరపెట్టుకున్నారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద కూడా రాత్రి సమయంలో వెళ్లి "కొలికపూడి వద్దు...శ్రీదేవి కావాలి" అంటూ నినాదాలు చేశారు. తిరువూరులో వైసిపి అభ్యర్థిని ఓడించాలంటే కొలికపూడి సరైన వ్యక్తి కాదని, ఉండవల్లి శ్రీదేవి అయితే టిడిపి గెలుపు ఖాయమని నాయకులు స్పష్టం చేశారు. తిరువూరు నుండి టాటా మ్యాజిక్‌లలో, కార్లలో విజయవాడకు సుమారు వంద మంది వరకు తరలివెళ్లారు.

ఇళ్లు, స్థలాలు సాధించాలంటే సిపిఎంను గెలిపించాలి

మార్పుకోసం సిపిఎం పాదయాత్రలో

సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ : ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పట్టాలు సాధించాలంటే సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించాలని సెంట్రల్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి, ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు అన్నారు. మార్పు కోసం సిపిఎం పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం సెంట్రల్ నియోజకవర్గంలోని 23,25 డివిజన్ల పరిధిలోని మెడికల్ రిప్రజంటేటివ్ యూనియన్ ఆఫీసు, పాత ఎంప్లాయిమెంట్ ఆఫీసు, సీతారాంపురం, చుట్టుగుంట, విజయాటాకీసు వంతెన తదితర ప్రాంతాల్లో ప్రచారం విస్తృతంగా జరిగింది. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రజల సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పట్టాలు, వాటి రిజిస్ట్రేషన్, డ్రైనేజీ, పనులు లేకపోవడం, తదితర సమస్యలను ప్రజలు నేతలకు వివరించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులను గెలిపించి, అసెంబ్లీకి పంపించినట్లయితే ప్రజల వాణిని వినిపించడానికి వీలుంటుందన్నారు. విజయవాడ నగరంలోని కాలువగట్లపై వేలాది మంది పేదలు దశాబ్దాల తరబడి నివాసముంటున్నారని, కానీ వారికి పట్టాలు ఇవ్వడంలో అటు వైసిపి, ఇటు టిడిపి మోసం చేశాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు వై సుబ్బారావు, కాజ సరోజ, బి చిన్నారావు, కె లక్ష్మణ, ఎస్‌కె పీరు, తదితర నాయకులు పాల్గొన్నారు.

NOTICE
IN THE HON'BLE COURT OF I ADDL JUNIOR CIVIL JUDGE: VIJAYAWADA
O.S.NO 2405/2022
Between :
Murala Adinarayana .... Plaintiff
And
Kommukuri Ratnamani ...Defendant
To,
Kommukuri Ratnamani,
W/o Late Gnanananda Sastry,
Door. No. 53-4-48/3,Christuraja puram, Vijayawada.
The above named Plaintiff filed the above suit against you for the suit amount of Rs. 3,81,000/-(Rupees three lakhs eighty one thousands rupees only) from and out the estate of deceased Kommukuri Gnanananda Sastry lying in the hands of the defendant other reliefs and the said suit was posted to 18-04-2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above suit will be decided setting you exparte.
(By Order of the Court)
Ch.Ajay Kumar, B.Com.,B.L,
Advocate
Jadagamvari Street
Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDG CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT SRIKAKULAM
M.V.O.P. 85/2023
Between: **Salla Bharatamma & 2 others**
---Petitioners.
And: **Yalavarthi Suresh Babu& 2 others**
---Respondents.
To,
R-1: Yalavarthi Suresh Babu, S/o Late Veera Raghavayya, aged 53 years, residing at H.No.41-1/5-76, Near American Hospital, 4th Line, Indira Colony. Dwaraka Nagar, Krishna Lanka, Vijayawada, Driver of the Lorry bearing No. AP16TK-0549.
R-2: Vadlani Swathi, W/o V.Sudhakar, aged about 39 years, Hindu, resident of Door No.5/152, Pedda veedhi, Ward No.5, Gudivada, Krishna District, Owner of the Lorry bearing No.AP16TK-0549.
పై నెంబరు పిటిషన్‌లో మీరు ప్రతివాదులుగా అయి ఉన్నారు. సదరు పిటిషన్‌లోMVOP. 85/2023లో మీకు నోటీసు అమలు కొరకు **తే 15-4-2024ది** వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజున మీరుగాని, లేదా మీ తరపున న్యాయవాది గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10-30ని॥** లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కావలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
ఎన్ని రమేష్
న్యాయవాది, శ్రీకాకుళం.

మొదటి పేజీ తరువాయి

యుటిఎఫ్ రాష్ట్ర నేత హరినాథ్‌రెడ్డి మృతి

యుటిఎఫ్ భవన నిర్మాణానికి ఎంతో శ్రమించారు. 1994లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఆయన యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా, జన విజ్ఞాన వేదిక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. వియోజన విద్య నందిగామ మండల ఎంఎల్‌ఓగా పని చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు చేశారు. ఆయన స్వగ్రామం వీరులపాడు మండలం జయంతి. యాభై ఏళ్ల క్రితం నందిగామ వచ్చి స్థిరపడ్డారు. ఉద్యమ నేతగానేకాన మంచి ఉపాధ్యాయులుగా పేరు సంపాదించుకున్నారు. నందిగామ మండలంలోని పలు పాఠశాలలో పని చేశారు. ప్రస్తుతం నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు పండిట్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. సామాజిక సేవలోనూ ఆయన ముందున్నారు. నెహ్రూ నగర్ నుండి గాంధీ సెంటర్ వెళ్లడానికి బిఎస్ఎన్ఎల్ పక్క రోడ్డు నిర్మాణంలో, అడ్డుగోడను తొలగించడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. పోస్టుకార్డుల ఉద్యమం నడిపి రోడ్డు వేయించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆయన అంత్యక్రియలు సాయంత్ర జరిగాయి.

ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటు : ఎంఎల్‌సి లక్ష్మణరావు

హరినాథ్ రెడ్డి భౌతికకాయాన్ని పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ హరనాథ్ రెడ్డి మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఉపాధ్యాయ ఉద్యమానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటని లక్ష్మణరావు పేర్కొన్నారు.

పలువురు ప్రముఖుల నివాళి

హరినాథ్ రెడ్డి భౌతికకాయాన్ని ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, కాంగ్రెస్ నాయకులు పాలేటి సతీష్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

భౌతికకాయంపై యుటిఎఫ్ జెండా కప్పి నేతల నివాళి

హరినాథ్ రెడ్డి భౌతికకాయంపై యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య, నాయకులు కె.సంజీవరెడ్డి, కష్ణయ్య, గోపాలకష్ణ, సుదానంద్ బెనర్జీ, ముక్తేశ్వరరావు, నరసింహారావు తదితరులు సంఘం జెండాను కప్పి నివాళులర్పించారు. ఎపిటిఎఫ్ నాయకులు ఎం.నాగేశ్వరరావు, ఎస్‌టియు నాయకులు బత్తిన అరుణ్ కిషోర్, పిఆర్‌టియు నాయకులు గడ్డం నారాయణరావు, ఎపి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు ఆర్.రాంబాబు నాయక్, యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వరరావు, రమణయ్య, గంగరాజు, లక్ష్మీనారాయణ, మహేశ్వర వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు గోపాల్, ఖాసీ, రవి శేఖర్, గోపీ నాయక్, శీను తదితరులు సంతాపం తెలిపారు.

తరచి తరచి చూసి....

భూములు ఇచ్చారు. రాయితీపై 75 ఎకరాల భూములు పొందిన అశోక్‌లేలాండ్ సంస్థ కోట్లాది రూపాయలతో మల్లవల్లిలో ఏర్పాటు చేసిన లారీ, బస్సు బాడీ బిల్డింగ్ భారీ యూనిట్ ఇప్పటికి తెరవలేదు. మల్లవల్లిలో ఏర్పాటు చేసిన ఫుడ్ పార్కుల్లోనూ నామమాత్రంగానే పెట్టుబడులు వచ్చాయి. ఫుడ్‌ఫార్కులో రూ.88 కోట్లతో నిర్మించిన సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్ (సిపిసి) అక్కరకు రాలేదు. వ్యవసాయంలో యాంత్రీకరణ, ఆక్వా విస్తరణతో గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉపాధి గగనంగా మారింది. ప్రత్యామ్నాయ ఉపాధి లేక యువత నిరుద్యోగంలో మగ్గాల్సి వస్తోంది.

మౌలిక వసతుల రంగంలో ఇలా

మౌలిక వసతులకు సంబంధించి గత టిడిపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలోని మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వార్డు, గ్రామ సచివాలయాలు, హెల్త్ సెంటర్ల నిర్మాణంతోపాటు నాడు నేడు కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలలు, ఆసుపత్రుల ఆధునీకరణకు పూనుకుంది. నాడు నేడులో రెండో దశ పనులు చాలా ప్రాంతాల్లో అసంపూర్తిగానే ఉన్నాయి. జిల్లా ప్రజలకు సాగు, తాగునీరుకు ప్రకాశం బ్యారేజీకి దిగువన మరో రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మిస్తామని టిడిపి ప్రభుత్వం, వాటి అంచనాలు పెంచి బ్యారేజీలుగా మార్చి నిర్మిస్తామని వైసిపి ప్రభుత్వం చెప్పినా మాటలు ఆచరణకు నోచుకోలేదు. రెండు ప్రభుత్వాలు ఇంటింటికీ కుళాయి గురించి ఘనంగా చెప్పినా ప్రజలకు అందుబాటులోకి రాలేదు.

బందరులో అభివృద్ధి పనులు

జిల్లా ప్రజల చిరకాల వాంఛ బందరు పోర్టు నిర్మాణం పారిశ్రామిక ప్రగతికి, రవాణారంగ వృద్ధికి దోహదపడుతుంది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎన్నికల కోడ్‌కు కొద్ది రోజుల ముందు పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నవయుగ సంస్థతో పోర్టు నిర్మాణంపై కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసింది. 2023 మేలో 10 నెలల క్రితం పోర్టు నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించింది. ఇప్పటి వరకు రూ.400 కోట్ల విలువైన పనులు జరిగాయి. అయితే అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వైసిపి అధినేత జగన్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేరలేదు. ఎన్నికలకు ఒక ఏడాది ముందు పనులను ప్రారంభించారు. ఫిషింగ్ హార్బర్ నిర్మాణంలోనూ జాప్యం జరుగుతోంది. వైసిపి హయాంలో బందరులో మెడికల్ కళాశాలను నిర్మించి ప్రారంభించారు.

గొప్ప సాంఘిక సంస్కర్త పూలే

నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు.... జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు అలంకరించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దోపిడీ, అణచివేత, వివక్షతలను ఎదుర్కొనేందుకు బడుగు బలహీన వర్గాలకు చదువు ముఖ్యమని భావించి.. విద్యను చిత్తశుద్ధితో మనోధైర్యంతో శ్రద్ధతో అభ్యసించి, ఉన్నతంగా ఎదగాలని సమాజానికి చాటిచెప్పారన్నారు. అందులో విజయం సాధించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. ప్రజలకు సాంఘిక న్యాయం, సమాన హక్కుల కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించి చైతన్యం తెచ్చి, విశేష సేవలు అందించారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

బందరులో...

అవనిగడ్డలో...

హనుమాన్‌జంక్షన్‌లో...

ఉయ్యూరులో...

పెనమలూరులో...

భక్తిశ్రద్ధలతో రంజాన్

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లిలో ముస్లింలు గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చల్లపల్లిలోని ఈద్గాహ్ మైదానంలో చల్లపల్లి, లక్ష్మీపురం గ్రామాల ముస్లింలు వేలాదిగా తరలివచ్చి ఖురాన్ గురువు సమక్షంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. ఎండ తీవ్రత నేపథ్యంలో ముస్లింలకు మజ్జిగ, మిఠాయిలు అందచేశారు. టీడీపీ, జనసేన నియోజకవర్గ నాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, జనసేన మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, ఉస్మాన్ షరీఫ్, పార్టీ నాయకులు తరలి వచ్చి ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. **పెనమలూరు:** పెనమలూరు వైసిపి ముస్లిం మైనారిటీ నాయకులు సిద్దిక్, మత పెద్దలు కానూరు సనత్ నగర్ 'మస్జిద్ ఏ ముబారక్' ఆధ్వర్యంలో ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ నమాజ్ లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **గన్నవరం:** క్రమశిక్షణ దాతృత్వం కలయికే రంజాన్ మాసం అని ముస్తాబాద్ జామియా మస్జిద్ ఇమామ్ హసీన్ ఇక్బాల్ అన్నారు. ముస్తాబాద్ ఈద్గాలో జరిగిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనలతో సందేశం ఇచ్చారు. ప్రత్యేకంగా ఈ నెలలో దివ్య ఖురాన్ అవతరించిందని, ప్రతి ఒక్క ముస్లిం తనకున్నంతలో ఈద్ నమాజ్ కు ముందు ఫిత్ర మరియు జకాత్ రూపంలో దానధర్మాలు చేయాలని సూచించారు. **కలెక్టరేట్ (కృష్ణా):** ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను మచిలీపట్నంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. గురువారం ఎంపీ వల్లభనేని బాలశౌరి, జనసేన నేత బండి రామకృష్ణ, ముస్లిం సోదరులతో కలిసి స్థానిక ఉల్లిం పాలెం దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. **ఉయ్యూరు:** రంజాన్ పర్వదినాన్ని గురువారం ఉయ్యూరులో ముస్లిలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.. దయారా మసీదుకు చేరుకుని పెద్దలను స్మరించుకున్నారు. చిన్నా పెద్ద నూతన వస్త్రాలు ధరించి ఒకరి కొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఏఎంసీ మాజీ చైర్మ న్ అబుకలాం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్, కో ఆప్షన్ సభ్యుడు ఖలీల్, ఉయ్యూరు మాజీ చైర్మన్ ఖుద్దూస్ టీడీపీ నాయకులు రఫీ, అజ్మతుల్లా, రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ అనీస్ తదితరులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. **అవనిగడ్డ:** ముస్లింలు ఉన్నత స్థానానికి చేరుకోవాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆకాంక్షించారు. గురువారం అవనిగడ్డలో ఏడో వార్డులోని ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అవనిగడ్డలో మసీద్ అభివద్ధి విస్తరణ పనులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గుడివాడ శేషుబాబు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, షేక్ బాబావలి, మహమ్మద్ వహీదుల్ల, మొగల్ హుస్సేన్, ఘంటసాల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్:** హనుమాన్ జంక్షన్‌లోని ఈద్గా ఆవరణలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సుహద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతత్వానికి అల్లా దీవెనలతో ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ముస్లిం సోదరులు ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అయిన రంజాన్ పర్వదినాన్ని ప్రతి ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని షేక్ మౌలాలి మస్జిద్ ప్రెసిడెంట్ అన్నారు. పురాతనమైన మదీనా మస్ జిత్ తీసివేసి ఆ స్థానంలో కొత్త హంగులతో కొత్త మస్జిద్ ఏర్పాటు చేయడం జరిగింది అని కొత్త మదీనా మస్జిద్ కట్టడానికి సహకరించిన హనుమాన్ జంక్షన్ ముస్లిం సోదరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. **పెడన:** పటాన్ శివారు గుడివాడ రోడ్ లో ఉన్న ఈగ్ధా వద్దకు చేరుకుని తెల్లవారుజాము నుంచే మత పెద్దలు, గురువులు బోధనలు చేశారు. అనంతరం గుడివాడ రోడ్ లో ఉన్న జామియా మసీదు వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల సమాధులకు నివాళులు అర్పించారు. వైసిపి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

'దళితుల్ని మోసం చేసిన వారికి గుణపాఠం చెబుతా'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): దళితులను అన్ని విధాలా మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొల్లూరి బసవ, కొక్కిలిగడ్డ సువర్ణరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక టిడిపి నియోజక వర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులను దారి మళ్లించి అందరికి పథకాలు రూపంలో పంచుతూ దళితుల అభివృద్ధిని అటకెక్కించారన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విదేశీ విద్యకు ఆ పేరు తీసివేసి యావత్తు దళిత జాతిని తీవ్రంగా అవమానించారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మూడు కార్పొరేషన్ లుగా విభజించి కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కిలిగడ్డ నవీన్, సిద్దెల జయరాజు, వేల్పుల మధు, వేల్పుల నాగబాబు, పసుమర్తి దినేష్, శీలం శర్మ, కొక్కిలిగడ్డ శ్రీకాంత్, మట్ట గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో జిల్లా పరిషత్ బాలుర

ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూములను గురువారం కలెక్టర్ పరిశీలించారు. గన్నవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు చేశారా లేదా పరిశీలించినట్లు తెలిపారు. ఏవైనా చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేసి ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఆధునిక ఉత్పత్తులతో రైతులకు మరింత చేరువ

ఏరీస్ అగ్రిగోల్డ్ చైర్మన్ డాక్టర్ రాహుల్

ప్రజాశక్తి-గన్నవరం

భారతీయ రైతుల సేవలో ఏరీస్ అగ్రిగోల్డ్ లిమిటెడ్ 55 ఏళ్లు పూర్తి చేసుకుందని, ఆధునిక ఉత్పత్తులతో మరింత చేరువ అవుతుందని ఆ కంపెనీ చైర్మన్ డాక్టర్ రాహుల్ తెలిపారు. గన్నవరం ఎస్ఎం కన్వెన్షన్ లో ఏపీ, ఒరిస్సాలకు చెందిన కంపెనీ డీలర్ల సమావేశం గురువారం నిర్వహించారు. ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ డీలర్స్ ట్రేనింగ్ ప్రొగ్రాం ఎమరాల్డ్ జూబ్లీ సందర్భంగా 500 మంది డీలర్లకు అనేక కొత్త అగ్రిటిక్, పంట పోషణ కార్యక్రమాలను తెలిపారు. డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ భారతదేశంలోని స్పెషాలిటీ మైక్రోన్యూట్రియెంట్ అతిపెద్ద తయారీదారు ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ డీలర్ల నుండి భాగస్వామ్యాన్ని పొందారన్నారు. కంపెనీ పురోగతిని రాబోయే ఉత్పత్తుల ప్రణాళికలను ఆవిష్కరించడానికి వేదికగా ఉపయోగపడిందని చెప్పారు. భారతీయ రైతుల సేవలో 55 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా కంపెనీ తన ఎమరాల్డ్ జూబ్లీని జరుపుకుంటోందని తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్, దక్షిణ ఒరిస్సా ప్రాంతాలలోని డీలర్లు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత, సుస్థిరత, కస్టమర్ సంతృప్తి పట్ల కంపెనీ నిబద్ధత గురించి హాజరైన వారికి వివరించారు. పంట దిగుబడిని పెంచడానికి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, వ్యవసాయ ఉత్పాదకతను ఆప్టిమైజ్ చేయడానికి రూపొందించిన అత్యాధునిక వ్యవసాయ ఇత్పత్తులను పరిచయం చేస్తోందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ ప్రతిష్టాత్మక ప్రణాళికలను ఆవిష్కరించడంలో,

రాబోయే ఉత్పత్తుల కీలక చర్చలు జరిగాయి. డీలర్లు అధిక సాంద్రత కలిగిన నీటిలో కరిగే ఎన్పీకే పంట పోషకాలు, 30 పురుగుమందులు, ఎరువుల శ్రేణి గురించి ప్రత్యక్షంగా తెలుసుకొనే వీలు కల్పించారు. భారతదేశంలో అతిపెద్ద తయారీ కంపెనీ మెడ్ ఇన్ ఇండియా మైక్రోన్యూట్రియెంట్స్, స్పెషాలిటీ క్రాప్ న్యూట్రిషన్ ప్రొడక్ట్స్, ఏరిస్ ఆగ్రో ఆవిష్కరణలో ముందంజలో ఉందని ప్రతినిధులు చెప్పారు. 130 ప్రపంచ స్థాయి బ్రాండ్లతో, ఏరిస్ ఆగ్రో మా "ప్రొద్ది మెడ్'తో 100కి పైగా పంటల వ్యవసాయ ఉత్పాదకతను, 1.90 లక్షల గ్రామాల్లోని రైతుల ఆదాయాన్ని ప్రభావితం చేస్తోందన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి: నిరుపేద విద్యార్థులకు దాతల సహాయం అభినందనీయమని అరబ్బీ మదరసా నిర్వాహకులు మహమ్మద్ ఆరీఫ్ అన్నారు. గురువారం సాయంత్రం చల్లపల్లిలోని అరబ్బీ మదరసాలో ఖురాన్ చదువుకుంటున్న నిరుపేద ముస్లిం విద్యార్థులకు ఇస్లామిక్ హెల్పర్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం గురువారం అందచేశారు. మదరసా వద్ద విద్యార్థులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసిన ఇస్లామిక్ హెల్పర్స్ సంస్థ నిర్వాహకులకు మదరసా నిర్వాహకులు మహమ్మద్ ఆరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ మృతి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కో ఆపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మూల్పూరు సత్యనారాయణ (101) బుధవారం మరణించారు. ఆయనకు ఐదుగురు కుమారులు, ఆయన కోడలు కేసరపల్లి గ్రామ సర్పంచ్‌గా, కుమారుడు పిఏసిఎస్ అధ్యక్షులుగా, గ్రామ పంచాయితీ సభ్యులుగా పని చేశారు. సత్యనారాయణ భౌతికకాయాన్ని గురువారం పలువురు సందర్శించి నివాళులర్పించారు.

ఇన్చార్జి ఎస్ఐగా వీరప్రసాద్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: బందరు తాలుకా ఎస్ఐ చాణిక్యను విఆర్‌కు పంపుతూ కృష్ణాజిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ఉల్లిపాలెంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ కేసు విచారణలో ఎస్ఐ చాణిక్యపై వచ్చిన రాజకీయపరమైన ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను విఆర్‌కు పంపారు. ఇన్‌ఛార్జి ఎస్ఐగా ఆర్‌పేట ఎస్ఐ వీరప్రసాద్‌కు బాధ్యతలు అప్పగించారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలం ముక్కొల్లు గ్రామంలో అర్ బి కె చైర్మన్ సమ్మెట రాఘవ ప్రసాద్ (నాని), కోపరేటివ్ బ్యాంకు మాజీ అధ్యక్షులు సమ్మెట బాబు, తులసీరావు పాటుగా 300 మంది గురువారం కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి తనయుడు అనుదీప్, పంచకర్ల సురేష్, సాదరబోయిన ఏడుకొండలు, గోపి నాగబాబు, కాసగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యలమర్రులో కైలే ప్రచారం

ప్రజాశక్తి-పెదపారుపూడి: యలమర్రు గ్రామంలో గురువారం మన ఇంటికి మన కైలే కార్యక్రమంలో పాల్గొని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంటికి మన కైలే కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్‌లి వైస్ ఎంపీపీ వెలగల పద్మ సచివాలయ మండల కన్వీనర్ జాజుల చిన్నారి వైయస్సార్ పార్టీ నాయకుడు ఖమ్మం డేవిడ్ పాల్గొన్నారు.

గన్నవరం అభివృద్ధికి కృషి : జ్ఞానేశ్వరి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా తన భర్త టీడీపీ, జనసేన, బీజేపీ కుటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ముందుకు సాగుతున్నారని జ్ఞానేశ్వరి స్పష్టం చేశారు. గురువారం విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలో గడపగడపకు ప్రజాగళం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను గన్నవరం నియోజకవర్గ అభివద్ధి కి యార్లగడ్డ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలోని మహిళలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమం లో నభిగాని కొండయ్య, అద్దేపల్లి సాంబశివ నాగరాజు, పట్టపు చంటి, కొంగన రవి, సాయిరామ రాజు, అరుణ కుమారి, అంజిబాబు, శివలీల, జాస్తి మురళి పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి , భవానీ పురం : భవానీపురం పరిధిలోని 11 కె.వి భవానిపురం ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా కొన్ని ప్రాంతాల్లో ఈ నెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు (2గంటలు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ తెలిపారు. ఎంఐజి 1 బ్లాకులు, స్వాతి థియేటర్ రోడ్, మానవమందిర్ రోడ్, అమృత అపార్ట్‌మెంట్ రోడ్, పోపూరివారి వీధి, హనుమాయ వీధి, గుడివాడ రామారావు వీధి, ప్రసాద్ హోటల్ రోడ్, లత హాస్పిటల్ రోడ్, ఎంపి.దాస్ వీధి, ఆకులరాజేశ్వరరావు మిల్ రోడ్, చెట్ల బజార్ వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు గురువారం ప్రకటనలో తెలిపారు.

జగన్‌తోనే సంక్షేమ పాలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగు తుందని విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అన్నారు. మండలంలోని గరికపాడు గ్రామంలో జగనన్న పాలనలో జరిగిన మంచిని వివరిస్తూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే సామినేని ఉదయభాను చేసిన అభివద్ధిని తెలియపరుస్తూ మరొకసారి గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని విమలభాను ఫౌండేషన్ చైర్మెన్ సామినేని విమలభాను నిర్వహించారు.

టిడిపి కరపత్రాలు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో 2వ వార్డు డాంగేనగర్‌లో బుధవారం రాత్రి ఉమ్మడి అభ్యర్థి శ్రీరాం తాతయ్య గెలుపే లక్ష్యంగా ఉమ్మడి మేనిఫెస్టోను ఇంటింటికీ తిరుగుతూ ప్రచార కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మోసిన్ అహ్మద్, జనసైనికులు నరేష్, తదితరులు పాల్గొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ సూపర్ సిక్స్ క్యాలెండర్‌ను ఇంటింటికీ అందజేశారు.

బిసిలకు వెన్నుదన్నుగా సిఎం జగన్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :
సమాజంలో వెనుకబడిన కులాలకు వెన్నుదన్నుగా నిలిచిన నేత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జగ్గయ్యపేట నియోజకవర్గ బీసీ నేతలు పేర్కొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం జగ్గయ్యపేట నియోజకవర్గ బీసీ నేతలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వెనుకబడిన కులాల నుంచి ప్రతి వర్గాన్ని గుర్తించి, కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పలుచోట్ల మసీదులు ముస్తాబయ్యాయి. ముస్లిం సోదరులు ప్రేమతో ఆలింగనం చేసుకుని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు ప్రముఖులు, పలు పార్టీల నాయకులు రంజాన్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రంజాన్ పండుగ పురస్కరించుకొని గురువారం ముస్లిం, సోదరీ సోదరీమణులకు, డివిజన్ ప్రజలకు సిపిఎం ఫ్లోర్ లీడర్, 50 డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్నేహం, సామరస్యాలను పెంపొందించే వివిధ మతాల పండగలను ఐకమత్యంగా జరుపుకోవడం మతసామరస్యానికి దోహదపడుతుందని కొనియాడారు. శాంతి సామరస్యాన్ని స్నేహభావాన్ని అన్ని పండుగ దినాల్లో చాటి చెప్పడమే మానవ పరమార్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు పి. రాజు,ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పశ్చిమ అభ్యర్థి షేక్ అసిఫ్ పలు మసీదుల్లో పాల్గొన్నారు. విజయవాడ గాంధీజీ మహిళా కళాశాలలో రంజాన్ సందర్భంగా ఈద్-ఉల్-ఫితర్ నమాజ్‌కు వైసిపి పశ్చిమ ఎంఎల్‌ఎ అభ్యర్థి షేక్ ఆసిఫ్ పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. 39వ డివిజన్లో గల మదీనా మస్జిద్ ఈద్గా కమిటీ వారి ఆహ్వానం మేరకు ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ తదనంతరం ముస్లిం మత పెద్దలను ప్రజలను మైనారిటీ నాయకులను కలిశారు. స్థానిక కార్పొరేటర్ గుడివాడ రాఘవ నరేంద్ర, మదీనా మజీద్ కమిటీ వారు ప్రెసిడెంట్ షేక్ మౌలాలి, సెక్రెటరీ ఎస్ డి హుస్సేన్. వైస్ ప్రెసిడెంట్ గాలి షాహిద్ కమిటీ సభ్యులు షేక్ సుభాని, షేక్ వసీం, షేక్ బాషా, షేక్ బషీర్ తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

పశ్చిమ నియోజకవర్గం చిట్టినగర్ సెంటర్ లోని మోతీ మసీద్ ఈద్గాలో కేశినేని శివనాథ్, టిడిపి, జనసేన బలపరిచిన పశ్చిమనియోజక వర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరితో కలిసి నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలలో టిడిపి అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా, టిడిపి నాయకులు ఎమ్.ఎస్.బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్ పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం శివనాథ్ నాయకులతో పాటు ముస్లిం సోదరలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మసీద్ ఇమామ్ నజీర్ అహ్మద్ ని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

గంపలగూడెం: మండల కేంద్రమైన గంపలగూడెంలో నేడు (ఈద్-ఉల్-ఫితర్) రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని జింకల పాలెం, పెనుగొలను, గోసవీడు, ఊటుకూరు, తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలంలో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రెడ్డిగూడెం, మద్దులపర్వ, ముచ్చనపల్లి, రంగాపురం గ్రామాల్లో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. **నందిగామ :** నందిగామలో రంజాన్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్‌రావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ పెద్ద మసీదు వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. **జగ్గయ్యపేట:** రంజాన్ పండుగను పురస్కరించుకొని మండలంలోని షేర్ మహమ్మద్ పేట, చిల్లకల్లు, గండ్రాయి, గౌరవరం, పోచంపల్లి ముక్త్యాల, అనుమంచిపల్లి గ్రామాలతోపాటు జగ్గయ్యపేట పట్టణంలో మసీదులలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బలుసుపాడు రోడ్డు ఈద్గాలో నెట్టెం శ్రీ రఘురామ్ పాల్గొన్నారు. **తిరువూరు :** ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇస్లాం మత గురువు రిజ్వీ ఈద్ ఉల్ ఫితర్ విశిష్టతను తెలిపారు. వైసిపి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు నల్లగట్ల స్వామిదాసు, కొలికపూడి శ్రీనివాసరావులు ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. **మైలవరం :** రంజాన్ వేడుకలను గురువారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి మైలవరం నియోజకవర్గ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, నియోజకవర్గ పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డిలు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

పెనమలూరు : ఎమ్‌డి సిద్దిక్, పెనమలూరు వైసిపి ముస్లిం మైనారిటీ నాయకులు, మత పెద్దలు 'మస్జీద్ ఏ ముబారక్' ఆధ్వర్యంలో ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ జరుపుకున్నారు. **విజయవాడ అర్బన్ :** మానవులందరూ సుఖ సంతోషాలతో ఉండటమే రంజాన్ పండుగ విశిష్టత అని ముఫ్తి రియాజ్ అన్నారు. నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమనం గురువారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా రంజాన్ సోదరులను ఉద్దేశించి ఆయన తెలుగులో ప్రసంగించారు. **విస్సన్నపేట :** తాతకుంట్ల గ్రామ శివారు గోరంపాలెం ముస్లిం పేటలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా జమియా మసీదులో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షులు షేక్ కాలేశా, గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మున్సిపాలిటీ వెస్ట్ ఇబ్రహీంపట్నంలో రంజాన్ సందర్భంగా మసీదు మత గురువులు వారిని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మైలవరం నియోజకవర్గం వైసిపి అభ్యర్థి తిరుపతిరావు, కౌన్సిలర్ జోగి రాము, కౌన్సిలర్ మొగిలి దయ, కోమటి కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, నల్లమోతు బోసు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా ఆస్థానంలో అల్తాఫ్ బాబా తో కలిసి మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

రంజాన్ శుభాకాంక్షలు చెబుతున్న సత్యబాబు (వన్‌టౌన్)

జగ్గయ్యపేట

గంపలగూడెం

యాగశాల పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై నిర్మాణంలో ఉన్న యాగశాల పనులను గురువారం ఆలయ ఇఒ కె.ఎస్.రామరావు పరిశీలించారు. దేవస్థానంలో జరుగుతున్న యాగశాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఆలయ ఇంజినీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్ వారితో మాట్లాడి పనుల వివరాలను సమీక్షించారు. అనంతరం వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలిచ్చారు. ఈ కార్యక్రమం ఇఒతో పాటు ఇంజినీరింగ్ అధికారులు, ఆలయ ఎఇఒ, వైదిక సిబ్బంది ఉన్నారు.

తీర్థ యాత్రలకు ప్రత్యేక రైలు

మే 18 నుండి యాత్రా స్పెషల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రైల్వే భారత్ గౌరవ్ పథకం కింద సేవలను అందించే సౌత్ స్టార్ రైల్ ఆధ్వర్యంలో పుణ్యతీర్థయాత్ర ప్రత్యేక రైలును ఏర్పాటుచేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి విఘ్నేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాగరాజ్, వారణాసి, గయ, అయోధ్య, హరిద్వార్, డిల్లీ, మధుర, అగ్రాకి మే 18 నుండి 29వ తేదీ వరకు 12 రోజుల పాటు రైల్ యాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ రైలు కొయంబత్తూరు నుండి బయలుదేరి గూడురు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, విజయవాడ, వరంగల్, స్టేషన్‌లలో రైలు ప్రయాణం చేసేందుకు వీలు కల్పిస్తున్నారని తెలిపారు. దారి పొడవునా యాత్రా విశేషాలను వివరించేందుకు ప్రత్యేకంగా పిఏ సిస్టమ్స్, సిసిటివి కెమేరాలు, కోచ్ సెక్యూరిటీ, టూర్ మేనేజర్‌లు, ట్రావెల్ ఇన్సూరెన్స్, వసతి, సందర్శనా, బస, మూడు పూటల దక్షిణ భారత భోజనం సహా వివిధ రకాల సౌకర్యాలను ఈ రైలు కలిగి ఉంటుందన్నారు. యాత్రికులు వివరాలు, బుకింగ్ కోసం 74167 18800 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

ఎన్నికల విధులపై అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : రాబోయే ఎన్నికల్లో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు చూడాలని నందిగామ డిఎస్‌పి డాక్టర్ రవికిరణ్ అన్నారు. వత్సవాయి మండలంలో భీమవరం, దేసు పాలెం, మంగొల్లు, చిన్న మోదుగుపల్లి, పెద్ద మోదుగు పల్లి, ఇందుకుపల్లి, మక్కపేట, కన్నెవీడు గ్రామాల యందు ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్స్‌ను తనిఖీ చేసి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు సూచించారు. ప్రశాంతంగా ఎన్నికలు 2024 జరగటానికి చేయాల్సిన విధివిధానాల గురించి సూచనలు చేశారు.

ఎంజి మోటార్స్ బ్లాక్ స్టోమ్ కారు ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఎం.జి మోటార్స్ ఆధ్వర్యంలో అత్యాధునిక సదుపాయాలు కల హెక్టర్ బ్లాక్ స్టోమ్ కారును మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు ఎం.జి మోటార్స్ సీఈవో సతిందర్ సింగ్ తెలిపారు. నగరంలోని ఎం.జి. మోటార్స్ షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. అన్ని సౌకర్యాలతో పాటు బ్లాక్ స్టోమ్ థీమ్‌తో కారును డిజైన్ చేశారన్నారు. డైనమిక్ బ్లాక్ సౌందర్యంతో బాడీ సైడ్ క్లాడింగో డార్క్ క్రోమ్ ఫిషిన్ అందరినీ ఆకట్టుకుంటుందని తెలిపారు. లగ్జరీ కార్లలో అగ్రగామిగా ఉందని తెలిపారు. ఎక్స్‌షోరూమ్ ధర రూ.21.24 లక్షలుగా నిర్ణయించారని, బుకింగ్స్ కొరకు దగ్గరలోని ఎం.జిమోటార్స్ నందుగాని లేదా డీలర్‌షిప్ వద్ద గాని సంప్రదించవచ్చని తెలిపారు.

గ్రాసం కొరత... పశు పోషకులకు వెతలు

ప్రజాశక్తి-గన్నవరం: వేసవి వచ్చిందంటే చాలు నీటితో పాటు పశువుల మేతకు కూడా అల్లాడాల్సిందే. కోత యంత్రాలతో పశువుల మేతకు గడ్డు కాలం వచ్చింది. వర్షాభావం ఏర్పడుతో పాటు కాలువకు నీరు సక్రమంగా అందక పోవడంతో నియోజకవర్గంలో వరి సాగు తగ్గే పరిస్థితితులు నెలకొన్నాయి. బోర్ల కింద వరి పంట సాగు చేసినా యంత్రాలతో కోయడంతో గడ్డి మేతకు పనికి రావడంలేదు.. దీంతో ఎండు వరి గడ్డికి డిమాండ్ పెరిగింది. నియోజక వద్ద కేంద్రానికి సమీప మండలాల నుంచి పశుపోషకులు గడ్డిని కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో ట్రక్కుకు వేలతో కొనుగోలు చేసి గడ్డి తీసుకురావడం కష్టంతో పాటు వ్యయంతో కూడిన పని అని పశుపోషకులు అవేదన వ్యక్తం చేస్తు న్నారు. దీంతో పాడి పరిశ్రమ సంక్షోభంలోకి వెళుతొంది. నాలుగు మండలాల్లో బోర్ల కింద వసతి ఉన్న రైతులు తమ భూముల్లో 15 వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేసినా

కోత వరి సాగు విస్తీర్ణం నానాటికీ సమీప ప్రాంతాల నుంచి ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు చేసి తెచ్చుకుంటున్న వరిగడ్డి ఖర్చు పెరిగింది. నుర్పిడి వ్యయం భరించలేక యంత్రాలతో వరిని కోయించడంతో వరిగడ్డిలో యాభై శాతం పనికి రాకుండా పోయింది. మిగిలిన గడ్డి నాణ్యంగా లేకపోవడంతో కొనేవారు ముందుకు రావడం లేదు.

ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి

వరి గడ్డికి కొరత ఉండడంతో పశుపో షకులు ఇతర ప్రాంతాల్లో పండిన వరిగడ్డిని కొను గోలు తీసి ట్రాక్టర్లు లారీలపై తరలించుకోవడం భారంగా మారింది. ట్రక్కు ధర రూ. 10 నుంచి రూ 12 వేల వరకు గడుతోందని రైతులు చెబుతున్నారు. స్థానికంగా ఎండు గడ్డితోపాటు పచ్చి గడ్డికి డిమాండ్ పెరిగింది. పచ్చిగడ్డి వేలు పలుకుతోంది. అంత ధర పెట్టి పచ్చి గడ్డిని, ఇతర ప్రాంతాల నుంచి వరి గడ్డిని కొనుగోలు పశువులను మేపినా, ఇచ్చే పాలకు వచ్చే నగదు చాలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు పశపో పకులు వచ్చిన కాడికి గేదెలను అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు. మూగజీవాలకు మేత కొరత లేకుండా చూడాల్సిన పశు సంవర్ధక శాఖ, ప్రభుత్వంపై ఉందని, వరిగడ్డిని కొనుగోలు చేసి తక్కువ ధరలకు అందించాలని పశు పోషకులు కోరుతున్నారు.

అప్పికట్లలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-పెదపారుపూడి
రాష్ట్రంలో త్వరలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా గెలుపు కోసం అతని సతీమణి వర్ల విశ్రమ పెదపారుపూడి మండలం అప్పికట్ల గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి జిల్లా మహిళా నాయకురాలు చలసాని దివ్య, యార్లగడ్డ లక్ష్మీ, పెదపారుపూడి టిడిపి మహిళా నాయకురాలు నత్త వాణి ప్రతి గడపగడప వెళ్లి పామర్రు శాసనసభ్యులు అభ్యర్థిగా వర్ల కుమార్ రాజా, మచిలీపట్నం ఎంపీ బాలశౌరిలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, టిడిపి మచిలీపట్నం పార్లమెంటు ఉపాధ్యక్షులు సూరపునేని సత్యనారాయణ,. కలపాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గం బీసీ సంఘం ఉపాధ్యక్షులు వీరంకి నరేంద్ర మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో బిసిలకు పూర్తిగా అన్యాయం జరిగిందని, బిసిలు ఆర్థికంగా, వత్తిపరంగా అభివద్ధి చెందాలంటే జనసేన, తెలుగుదేశం, బీజేపీ ల కూటమి ప్రభుత్వం రావాలని అన్నారు. **పెడన:** మండల పరిధిలోని చెన్నూరు చెందిన దాదాపు వంద కుటుంబాలకు పైగా గురువారం ఎంపీ అభ్యర్థి బాలశౌరి కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు.

సోషల్ మీడియాలో ఉద్రిక్త పోస్టులు పెడితే చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సామాజిక మాధ్యమాలను తమ పార్టీ ప్రచార కార్యక్రమాలకు ఉపయోగించుకోవడంలో తప్పు లేదు, కానీ ఉద్రిక్తతలను, ఘర్షణ వాతావరణాన్ని పెంచే విధంగా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులు, కార్యకర్తల పైన అనుచిత, అసభ్యకర, వివాదాస్పద ఆరోపణలు వ్యాఖ్యలు చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కృష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ హెచ్చరించారు. వాట్సప్ గ్రూపులలో కనుక ఇలాంటి వివాదాస్పద పోస్టింగులు చేస్తూ, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ, రాజకీయ, వర్గ ఘర్షణలు లేవనెత్తుతూ పరపతికి భంగం కలిగేలా వ్యవహరిస్తుంటే అలాంటి సందర్భాలలో సదరు వాట్సాప్ గ్రూపుల అడ్మిన్లను కూడా వాటికి బాధ్యులను చేస్తామని, అడ్మిన్లుగా ఉన్న వారు తమ తమ గ్రూపులలో అటువంటి వివాదాస్పద పోస్టులు వచ్చినపుడు వాటిని తొలగించడం, పోస్ట్ చేసిన వారిని హెచ్చరించి గ్రూపునుండి పంపించడం, అవసరమనుకుంటే ఆ సమాచారాన్ని స్థానిక పోలీసు వారికి తెలియ చేయాలని, లేకపోతే సదరు వాట్సాప్ గ్రూపుల అడ్మిన్ల ప్రమేయం కూడా ఆయా విషయాలలో ఉంది అని భావించవలసి వస్తుందని తెలిపారు. అంతే కాకుండా అనైతిక, వివాదాస్పదమైన పోస్టులు పెట్టడం, సర్క్యులేట్ చెయ్యడం లాంటివి చేసి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొకుండా అభ్యర్థులు తమ అనుచర వర్గానికి మార్గ నిర్దేశనం చెయ్యాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు- 2024ను నిర్వహించుకునేలా ప్రతిఒక్కరూ సహకరించాలని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా, ఎన్నికలు విజయవంతంగా ముగించాలని సూచించారు.

ఇద్దరిపై కేసు నమోదు

పెనమలూరు మండలం వణుకూరు గ్రామానికి చెందిన అరేపల్లి శ్రీకాంత్ (వైఎస్ఆర్సీపీ) ,అలాగే గ్రామానికి చెందిన,ఉయ్యూరు మహేష్ (టీడీపీ) విరి ఇరువురు పై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ ఓ ప్రకటనలో తెలిపారు.సోషల్ మీడియాలోని ఫేస్ బుక్, వాట్సాప్ మరియు ఇతర ప్లాట్ ఫామ్స్ లో ప్రధాన ప్రత్యర్థి పార్టీల అభ్యర్దులపైన, కార్యకర్తల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, వ్యక్తిగత ఆరోపణలకు, దూషణలకు దిగుతూ తద్వారా సదరు రాజకీయ పార్టీల మధ్య ఉద్రిక్తతలను, ఘర్షణ వాతావరణాన్ని సష్టిస్తున్న రెండు ప్రధాన పార్టీలకు చెందిన ఇద్దరు వ్యక్తులపై పెనమలూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారన్నారు.

వేదవ్యాస్‌ను కలిసిన బాలశౌరి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)
పెడన అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ సీటు ఆశించి నిరాశతో ఉన్న మాజీ డిప్యూటీ స్పీకర్ బూడగడ్డ వేదవ్యాస్ నివాసానికి బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జనసేన నియోజక వర్గ ఇంఛార్జి బండి రామకష్ణ,లు గురువారం పార్టీ నాయకులతో వెళ్లి వేదవ్యాస్ కలిశారు. ఇద్దరి మధ్య కొద్ది సేపు జరిగిన చర్చలు అనంతరం బాలశౌరి విలేఖర్లతో మాట్లాడుతూ కొన్ని కారణాల వలన ఆశించిన సీటు వ్యాస్ కి రాలేదన్నారు.ఇక్కడ పరిస్థితులు ఒకటి రెండు రోజుల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తో చర్చించి వేద వ్యాస కు రాజకీయంగా న్యాయం జరిగేటట్టు చూస్తాం హామీ ఇచ్చారు.వేదవ్యాస్ కి వేరే ఆలోచన లేదని మాతోని కలసి పనిచేస్తారు మా విజయంలో ఆయన కూడా భాగస్వామి అవుతాడని స్పష్టం చేశారు.బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ బాల శౌరి తో గత 20 సవంత్సరాల నుండి పరిచయం ఉందని అంతే కాకుండా వారితో బంధుత్వం కూడా ఉందని అయితే కొన్ని సమస్యలు ఉన్నాయని అవన్నీ వారితో చర్చించడం జరిగిందన్నారు. అలాగే వారి విజయానికి తన శాయశక్తులా కషి చేస్తానని ప్రకటించారు.

కోడూరులో గంగానమ్మ జాతర

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగానమ్మ తల్లి 49వ జాతర మహోత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి దర్శనానికి వేలాదిగా యాత్రికులు బుధవారం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో గంగానమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు శీను గురుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కోట యుగంధర్ రావు భక్తులకు ఏర్పాట్లు పర్యవేక్షించారు. కోడూరు మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుండి ప్రభలను కట్టి మొక్కుబడులను తీర్చుకున్నారు. అవనిగడ్డ డిఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో 76 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. అవనిగడ్డ సీఐ త్రినాథ్, కోడూరు ఎస్ఐ పి.శిరీష తో పాటు సబ్ డివిజన్లోని పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. కోడూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు కోడూరు నాగరాజు ఆధ్వర్యంలో 5 వేల మంది భక్తులకు చల్లటి శీతల పానీయాలను అందజేశారు. బుధ గురువారలలో 20 వేల మందికి పైగా యాత్రికులు అమ్మవారిని దర్శించారని కోడూరు ఎస్సై పి.శిరీష తెలిపారు.

శ్రీ చైతన్యలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి: మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామానగరంలోని శ్రీచైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఐదవ తరగతి పూర్తి అవుతున్న విద్యార్థులకు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, ప్రమోషన్ పట్టాలతో విద్యార్డులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చల్లపల్లి జెడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారి సజనాత్మకశక్తిని పెంపొందించడానికి శ్రీ చైతన్య విద్యాసంస్థలు అవలంభిస్తున్న విద్యా విధానం అభినందనీయమని అన్నారు.ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ ఫైనల్ లెవెల్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్డులను అభినందించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: ఎండలు మండుతున్న నేపథ్యంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు వాసవి క్లబ్ సభ్యులు ముందుకు వచ్చారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శ్రీ సాయి మెడికల్ అండ్ ఫాన్సీ షాపులో వేసవి అమృతధార శిబిరాన్ని ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాటసారులకు మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంబూరు సుబ్రమణ్య గుప్తా, చెంచు రాములు తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్ల ద్వారా తాగునీరు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గ్రామస్తుల దాహం తీరుస్తున్న వి క్యూబ్ ఫౌండేషన్ .మండలంలోని వడ్లమన్నాడు గ్రామ ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందిస్తున్నారు. వడ్లమన్నాడు శివారు రెడ్డిపాలెం గ్రామస్తులు మోదుగమూడి అంకల రావు పామర్తి వీర రాఘవులు కలసి హైదరాబాదులో విక్యూబ్ సాఫ్ట్వేర్ కోచింగ్ సెంటర్ ప్రారంభించి తద్వారా వి క్యూబ్ ఫౌండేషన్ ద్వారా చుట్టుపక్కల గ్రామాల్లో అనేక సహాయ సహకారాలు చేపట్టారు. సేవా కార్యక్రమంలో భాగంగా వడ్లమన్నాడు గ్రామపంచాయతీ మంచినీటి చెరువులో నీరు లేని కారణంగా కుళాయిల ద్వారా నీరు సరఫరా కావట్లేదు . ప్రజల తాగునీటి అవసరాన్ని గుర్తించి గత వారం రోజుల నుండి పంచాయతీ వారి సహకారంతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తూ గ్రామస్తుల దాహార్తిని తీరుస్తున్నారు.

మానవతా సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గన్నవరం: జ్యోతిరావు పూలే జయంతి సందర్భముగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న చలివేంద్రం గన్నవరం వెంకటేశ్వర థియేటర్ సెంటర్, సాయి లక్ష్మీ రోడ్ లైన్స్ వద్ద బుధవారం బస్ స్టాప్ నందు, గన్నవరం నుంచి ఆగిరిపల్లి వెళ్లే రోడ్డు వద్ద చలివేంద్రంలు ఏర్పాటు చేశారు. జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు జరిపి దాత కూర్మాల సత్య శ్రీనివాస కుమార్, శిరీష దంపతు లు మీసేవ ఓనర్ సహకారంతో పాదచారులు, ప్రయాణికులకు వేయమందికి మజ్జిగ వితరణ చేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమము లో పాల్గొన్నవారు అధ్యక్షులు మడుపల్లి బాలకష్ణమూర్తి సెక్రటరీ కర్ర వరప్రసాదరావు ట్రెజరర్ పి రామకష్ణారావు పి అనురాధ జాయింట్ సెక్రెటరీ వీసం ప్రసాదరావు కమిటీ సభ్యులు మోటమర్రి శేఖర్ మామిడి రాధిక డాక్టర్ వి విజయ్ కుమార్ చిలంకూరి లక్ష్మీనారాయణ రెడ్డి మీసేవ కుమార్ తదితరులు పాల్గొని సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బోనస్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ధర వ్యత్యాస బోనస్ పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని కొత్తగూడెం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర వ్యత్యాస బోనస్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు అప్పిడి సాంబిరెడ్డి మాట్లాడుతూ 1-12- 2023 నుండి 31 -3 -2024 వరకు సంబంధించి బోనస్ కింద రూ.4,99,490లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రథమ స్థానంలో భీమవరపు ముత్తారెడ్డికి బోనస్ కింద రూ.13,625లు, ద్వితీయ 12,526, తృతీయ స్థానం కింద రూ.9,725 లను అందజేశామన్నారు. కళ్యాణమస్తు, క్షణబంధు పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పాలు పోసి అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేతన కార్యదర్శి భీమవరపు వెంకటరెడ్డి, పాలకవర్గ సభ్యులు, పాడి రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

13న సామాజిక భవనం ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం లో లైన్స్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన సామాజిక భవనాన్ని ఈనెల 13వ తేదీన ప్రారంభించనున్నట్లు ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త పాలకమండలి చైర్మన్ ఎస్.వి.సుధాకర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మైలవరం తిరువూరు రోడ్డు పక్కన సుమారు రూ.20 లక్షలు దాతల విరాళం ద్వారా వచ్చిన సొమ్ముతో లయన్ సామాజిక భవనాన్ని సకల సౌకర్యాలతో నిర్మించామన్నారు. ఈ భవనంలో భోజనశాల, వంటగది తదితర అవసరమైన గదులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మైలవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బిసిల శ్రమతోనే బాబు గెలుపు

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్రవ్యాప్తంగా బిసిల సంయుక్త శ్రమతోనే తిరిగి బాబు ముఖ్యమంత్రి అవుతారని ఎన్టీఆర్ జిల్లా గౌడ సంఘం సాధికార కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు పేర్కొన్నారు. గురువారం తోటమూలలో గల ఎస్ఆర్ కళ్యాణ మండపంలో జిల్లా ముదిరాజుల సంఘం కన్వీనర్ దొంతాల బుచ్చి రామయ్య అధ్యక్షతన జయహో బిసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న కిషోర్ బాబు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో నాడు ఎన్టీఆర్ ఇచ్చిన రిజర్వేషన్ల సైతం కొల్లగొట్టినట్లు చెప్పారు. ఈ క్రమంలో ఎంపి కేశినేని చిన్ని ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావును గెలిపించి, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని వివరించారు. కందిమల్ల శేషగిరిరావు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులతోపాటు, స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు రేఖల వీరారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కొత్త రజనీకాంత్, డివి కష్ణారావు, యాసారపు ముత్యాలరావు, చింతల మల్లేశ్వరరావు, వివిధ గ్రామాల బీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక విస్సన్నపేటలో షేక్ బడే హజరత్ జ్ఞాపకార్థం వారి మిత్రులు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మనోజ్, సూర్య, రామకృష్ణ, సునీల్ కుమార్, శ్రీను, గోపి, బాలు, జయరాజు, వీర్ల కిరణ్, దీపు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

జొన్నలగడ్డ చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు చెక్ పోస్ట్‌లను నందిగామ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్, సిఐ హనిష్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద వాహనాల రాకపోకలు, తనిఖీలను పరిశీలించి, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చెక్ పోస్టు సిబ్బంది ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సిబ్బంది 24/7 నిరంతరం వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. నగదు, మద్యం మొదలగునవి పట్టుబడిన యెడల తక్షణమే అధికారులకు సమాచారం అందించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండ అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని పలు అంశాలపై చెక్ పోస్టు సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు.

నందిగామలో తనిఖీ చేస్తున్న ఎసిపి రవి కిరణ్

రెండు గ్రామాల్లో స్వచ్ఛంద బడిబాట

ప్రజాశక్తి - తిరువూరు : విద్యాహక్కు చట్ట ప్రకారం బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. బుధ, గురువారాల్లో గానుగపాడు, జి.కొత్తూరు గ్రామాల్లో స్వచ్ఛంద బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయవద్దని, వేసవిలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్ వంటి వాటిల్లో శిక్షణ ఇప్పించాలని తల్లి తండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, రాం ప్రదీప్, సుదర్శన్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు

సౌమ్య, చిన్నిలను గెలిపించాలి : ఉమా

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన ప్రభుత్వం రావడం తథ్యమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నందిగామ పట్టణంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు ఎన్డీఏ నందిగామ అభ్యర్థిని తంగిరాల సౌమ్యతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు ఏప్రిల్ నుండే ఇస్తామని అధికారంలోకి వచ్చాక జూలై నెలలో ఈ మూడు నెలల మొత్తం కలిపి 7 వేల పెన్షన్ టిడిపి అందిస్తుందని అన్నారు. వికలాంగులకు మొదటి నెల నుండి 6 వేల పెన్షన్ ఇస్తామన్నారు. నందిగామ ఎన్డీయే అభ్యర్థిని తంగిరాల సౌమ్య, విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని చిన్నిలను మంచి మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగామలో ప్రచారం చేస్తున్న మాజీమంత్రి దేవినేని ఉమా

ఎటువంటి గొడవలకు వెళ్లొద్దు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సాధారణ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్నవరం గ్రామంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో చిల్లకల్లు పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి.సతీష్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా గ్రామంలో ఎటువంటి గొడవలు జరగకుండా ఉండేందుకు అందరూ కలిసిమెలిసిగా ఉండాలని, స్వచ్ఛందంగా ఓటు హక్కును వినిగించుకునేలా చూడాలని కోరారు.

రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న దృశ్యం

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి వత్సవాయి : టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తరపున రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేసిన తాళ్లూరు మరియు మాచినేనిపాలెం గ్రామ ఎంపీటీసీ బొల్లా వెంకటేశ్వరరావు, వత్సవాయి మండలం తాళ్లూరు, మాచినేనిపాలెం గ్రామంలో గ్రామ ఎంపీటీసీ బొల్లా వెంకటేశ్వరరావు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తరపున గ్రామ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందజేశారు. తాళ్లూరు మాచినేని పాలెం గ్రామంలో ఉన్న 150 కుటుంబాల ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఇవ్వటం జరిగింది ఇందులో ముస్లిం పెద్దలు సొందు మియా, జానీ, ఖాసీం సాహెబ్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు

శామ్‌సంగ్ స్మార్ట్ ఫోన్ పరికరాలు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశంలోనే అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ అత్యుత్తమ సెగ్మెంట్‌లో గెలాక్సీ ఎం 15 స్మార్ట్ ఫోన్‌లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు శామ్‌సంగ్ కంపెనీ రీజనల్ ఇన్‌ఛార్జి ఎం.ఈశ్వర్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. అత్యాధునిక ఫీచర్లతో గెలాక్సీ ఎం 55 స్మార్ట్ 5జీ, గెలాక్సీ ఎం 15, అనే రెండు మాస్టర్ పరికరాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఇవి స్మార్ట్ ఫోన్‌లో సూపర్ అమోలెడ్ ప్లస్ డిస్‌ప్లే, బ్యాటరీ, శక్తివంతమైన ప్రాసెసర్లతో వినియోగదారులకు అత్యుత్తమంగా పనిచేస్తామని తెలిపారు.

ఆహార విభాగంలో నగర రెస్టారెంట్లకు అవార్డులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆహార విభాగంలో నగరంలోని రెస్టారెంట్లకు స్విగ్గీ అవార్డులను అందచేసినట్లు సంస్థ ఫుడ్ విభాగ ప్రతినిధి రోహిత్ కపూర్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని వివిధ రెస్టారెంట్ల నుండి అత్యధికంగా ఆర్డర్లు తీసుకుని వినియోగదారులకు అందించినందుకు వివిధ రెస్టారెంట్లకు అవార్డులను అందచేశామని తెలిపారు. ఇందులో భాగంగా మొగల్‌రాజపురంలోని బెంగుళూరు భవన్‌కు సాఫ్ట్, స్పాంజి ఇడ్లీ టాప్ ఆర్డర్‌లను అందుకుందన్నారు. డొమినోస్ పిజ్జాలు కూడా ఆర్డర్‌ను ఎక్కువగా సాధించని తెలిపారు. ఆర్. ఆర్. దర్బార్, ఆర్ఆర్ జాయింట్స్, సిల్వర్ దమ్ బిర్యానీ, హోటళ్లకు అత్యధిక ఆర్డర్‌లు సాధించిన సందర్భంగా అవార్డులను అందించినట్లు తెలిపారు. 29 వేల మంది వినియోగదారుల వద్ద నుండి ఓటింగ్ తీసుకుని అవార్డులను అందించామని తెలిపారు.

నేడు బిసిల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గ బీసీల ఆత్మీయ సమావేశం మైలవరం నూజివీడు రోడ్‌లోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని నియోజకవర్గ పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంఘాల నాయకులు, సంఘాల ప్రతినిధులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడుఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - మైలవరం : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఓల్డ్ పెన్షనర్స్ భవనంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు వివిధ పోటీ పరీక్షల్లో పోటీపడుతున్న విద్యార్థులకు విజయం సాధించటం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ మైలవరం మండల కమిటీ గురువారం ఒక పర్యటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యావేత్త, పోటీ పరీక్షల నిపుణులు ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ్‌రావు హాజరవుతారని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..

బాదంపాలు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. నిర్వాహకులు రామిరెడ్డి కోటి సూర్యం ప్రారంభించగా మొదటిరోజు వెయ్యిమందికి బాదంపాలు పంపిణీ చేశారు. మిత్రుడు జల్లా రవి, దేవత విశ్వేశ్వరరావు, అన్నవరపు నటరాజు, పంచాయతీ కమిషన్ హేమమాలిని పాల్గొన్నారు. దాతలు హరిత కిషోర్ లక్కీ, ఏసి వర్క్స్, స్పేర్ పార్ట్స్ జవ్వాజి రామానుజ చాటగడ్డ రామకృష్ణ జల్లా రవి సౌజన్యంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న నిర్వాహకులు

పూలేకు నివాళులర్పిస్తున్న కలెక్టర్

బందరులో...

అవనిగడ్డలో...

మహనీయుడు జ్యోతిరావు పూలే

జయంతి కార్యక్రమాల్లో వక్తలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మహిళల విద్య, సామాజిక న్యాయం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ ఆవరణలో గల జిల్లా బీసీ సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ సాంఘిక సంస్కర్తగా మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు చాలా గొప్పవని కొనియాడారు. దోపిడీ, అణచివేత, వివక్షతలను ఎదుర్కొనేందుకు బడుగు బలహీన వర్గాలకు చదువు ముఖ్యమని భావించి విద్యను చిత్తశుద్ధితో మనోధైర్యంతో శ్రద్ధతో అభ్యసించి, ఉన్నతంగా ఎదగాలని సమాజానికి చాటిచెప్పి అందులో విజయం సాధించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. ప్రజలకు సాంఘిక న్యాయం, సమాన హక్కుల కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించి చైతన్యం తెచ్చి, విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారి జి రమేష్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ వద్ధుల సంక్షేమ శాఖ అధికారి కామరాజు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, హాస్టల్ సంక్షేమ అధికారులు, సంక్షేమ శాఖల కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక వలందపాలెంలో ఉన్న పూలే విగ్రహానికి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు, జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే జ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ భారతదేశంలో మనువాదానికి వ్యతిరేకంగా సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూ మహిళలకు విద్య కోసం పాఠశాల నిర్మించి విద్యా బోధన చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సిహెచ్.రాజేష్, టి చంద్రపాల్, పి నాగయ్య, ఎన్ ఎస్ నారాయణ, సిహెచ్.జయరావు పాల్గొన్నారు. **చల్లపల్లి:** స్థానిక కేంద్ర రాజేశ్వరరావు వికాస్ కేంద్రంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డాడ ప్రసాద్, ఉప్పల సాంబశివరావు, నాగమల్లేశ్వరరావు, కొండేటి భాస్కరరావు, పులివర్తి వెంకటేశ్వరావు, పాల్గొన్నారు. దళిత, వెనుక బడినవర్గాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నాగాయలంకలోని అంబేద్కర్ విగ్రహం సెంటర్లో వేదిక కన్వీనర్ తానంకి పోతురాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు, కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చెన్ను రంగారావు, లంకే శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు:** తోట్లవల్లూరులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తూమాటి సుధాకర్, కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాష్ రావు, వల్లూరు రాంబాబు, గురువందుపల్లి ఎలిజర్ బాబు, గోరుపర్తి శ్రీనివాసరావు, కనకాల మేడిబాబు పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్:** సమ సమాజ స్థాపనకు విద్య వ్యాప్తికి మహిళా సాధికారతకు తన జీవితం అంకితం చేసిన తొలి సమాజ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పేర్కొన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో ఆర్ఆర్ఆర్డీఎస్ ఆధ్వర్యంలో గురువారం జ్యోతీరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెజవాడ వెంకటకృష్ణారావు, బీసీ ఫెడరేషన్ నాయకులు కొలుసు గంగాజలం, మందపాటి రాంబాబు, పల్లగాని వీరాంజనేయులు, దేవరకొండ శ్రీనివాసరావు, పాల సొసైటీ అధ్యక్షుడు మొవ్వా శ్రీనివాసరావు.నెరుసు తాతయ్య పాల్గొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మారుబోయిన కోటేశ్వరరావు, కూరెళ్ల సుభాచారి, కళ్లేపల్లి నారాయణరావు, వడ్డీ రాజేశ్వరరావు, నారగాని కొండలరావు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ఏజీఅండ్స్ జీఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్, గౌరవాధ్యక్షుడు నూకల సాంబశివరావు, సెక్రటరీ పూర్ణచ ంద్రరావు, బాపిరాజు, డాక్టర్ తిరుమలరావు, భానుప్రకాశ్, పొగిరి రాము తదితరులు పాల్గొని పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించారు. **అవనిగడ్డ:** వైసిపి కార్యాలయం వద్ద జ్యోతిబాపూలే చిత్రపటానికి శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, నలుపుర్తి రమేష్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ దొంగల సుమతీదేవి, రేపల్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గోవా గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ కార్యాలయం వద్ద పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.

చల్లపల్లిలో...

హనుమాన్‌జంక్షన్‌లో...

తోట్లవల్లూరులో...

ఉయ్యూరులో...

'సూపర్ సిక్స్' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: దోపిడి, దుర్మార్గం ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజు దగ్గర ఉందని గుడివాడ కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కుచ్చి కాయలపూడి, పోలిమెట్ల గ్రామంలో రాము ప్రచారం జరిగింది. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సూపర్ సిక్స్ మేనిఫెస్టో ను ప్రజలకు వివరించారు. గుడివాడ నియోజకవర్గం ప్రజలు వైయస్సార్ పార్టీని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, పిన్నమనేని బాబ్జి, కొడాలి రామరాజు, ప్రసాదు జనసేన, బిజెపి, టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొండాలమ్మను దర్శించుకున్న కేశవరెడ్డి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని గుంటూరు జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కేశవరెడ్డి గురువారం దర్శించుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ఆయనను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి యొక్క శేష వస్త్రము మరియు ప్రసాదము అందజేశారు.

ఇళ్లస్థలాల సమస్య పరిష్కారానికి కృషి : సతీష్

ప్రజాశక్తి-ఉంగుటూరు: గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇచ్చి ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తామని యార్లగడ్డ సతీష్ అన్నారు. గన్నవరం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గెలుపు కోసం గురువారం మండలంలోని మానికొండ గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు ప్రచారంలో భాగంగా రెండోరోజు ఇంటింటి ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆరుమళ్ళ వెంకటకష్ణారెడ్డి, మండవ రమ్యకృష్ణ, సాయి, రవికుమార్, బెజవాడ నాగేశ్వరరావు, వరికూటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే పేదలకు సంక్షేమం

ప్రజాశక్తి-పమిడిముక్కల: నందమూరి తారక రామారావు స్థాపించిన టిడిపి పేదల పార్టీ అని వర్ల చాణిక్య అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని ఆగినపర్రు గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి విజయం సాధిస్తుందన్నారు సంక్షేమ ఫలాలు పేదలకు అందాలంటే టిడిపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు బాబ్జి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వెంకట నరసమ్మకు నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల: తాడేపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి పిఏసీఎస్ ఛైర్పర్సన్ తాతినేని వెంకట కృష్ణారావు మాతృమూర్తి తాతినేని వెంకట నరసమ్మ ఇటీవల మృతిచెందగా గురువారం జ్ఞాపకార్థ కూడిక నిర్వహించారు. కొడాలి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన వెంకట నరసమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే రమేష్ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: అవినీతికి తావు లేని పాలన అందించిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని మండల అధ్యక్షుడు నక్క గాంధీ, ఎంపీపీ నగేష్ అన్నారు. బాపులపాడు మండలం దంటగుంట్ల, మల్లవల్లి తదితర గ్రామంలో వల్లభనేని వంశీ తరపున ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో కులమత పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని అన్నారు. వైసీపీ పాలనలో అర్హులందరికీ నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, కన్వీనర్ అవిరినేని శేషగిరిరావు,మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్అనీషా, మల్లవల్లి సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ వెంకటనారాయణ పాల్గొన్నారు.

టిడిపితోనే యాదవుల సంక్షేమం : యార్లగడ్డ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: యాదవుల సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యం టీడీపీతోనే సాధ్యమని ఉమ్మడి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ గ్రామంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ ఆవరణలో గన్నవరం నియోజకవర్గ స్థాయి యాదవుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా యాదవ సామాజిక వర్గ నేత దివంగత టీడీపీ మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ బచ్చుల అర్జునుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ యాదవుల సంక్షేమాభివద్ధి టీడీపీతోనే సాధ్యమని చట్టసభల్లో సమన్యాయం కల్పించిందన్నారు. రాజకీయం, సంక్షేమం, విద్య, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించిందన్నారు. వ్యవసాయం, పశు పోషణ, పాల ఉత్పత్తి తదితర రంగాల్లో యాదవ సోదరులకు ప్రభుత్వం నుంచి ఆదరణ లభించే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో బచ్చుల బోసుబాబు, సర్నాల బాలాజీ, చిమట రవివర్మ, అమతపల్లి సూర్యనారాయణ, కొలుసు రాంబాబు, మజ్జిగ నాగరాజు, మందపాటి రాంబాబు, దండిబోయిన రాంపండు, నెర్సు గోపాలకష్ణ, నెర్సు రామ్మోహన్, చిన్నబోయిన వెంకటేశ్వరరావు, మాగంటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో ఇసుక తవ్వకాల అడ్డగింత

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం కరకట్ట వద్ద డంపింగ్ యార్డ్ నుంచి గత రెండు వారాల నుంచి యదేచ్ఛగా అక్రమంగా రాత్రి, పగలు తేడా లేకుండా జరుగుతున్న అక్రమ తవ్వకాలను టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం తాడికొండ చిన్న, జనసైనికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న) మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా శ్రీకాకుళం డంపింగ్ యార్డ్ లో యంత్రాంగాల సహాయంతో టిప్పర్లలో ఇసుక లోడింగ్ జరుగుతుందని దాని గురించి రెవెన్యూ మరియు పోలీస్ శాఖలను తవకలపై పర్మిషన్ చూపమని కోరగా అధికారులు జగనన్న లేఅవుట్లకు పర్మిషన్ ఉందని చెబుతున్నారని వారు తెలిపారు. జగనన్న లేఅవుట్లకు వెళ్తుంటే ఈ ఇసుక లారీల దగ్గర నుంచి ఒక టన్నుకి రూ.650 చొప్పున ఎందుకు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ ఇసుక తవ్వకాలకు సంబంధించిన పర్మిషన్ చూపమని సంబంధిత అధికారులను కోరారు ఏ అధికారి కూడా పర్మిషన్ చూపలేదని అన్నారు. పర్మిషన్ లేకుండా డంపింగ్ యార్డ్ వద్ద అక్రమగా తవ్వకాలు జరుగుతుండగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న కూడా తవ్వకాలను ఏ ఒక్క అధికారి వచ్చి పరిశీలించలేదని అన్నారు. ప్రజాప్రతినిదులకు కొమ్ము కాస్తున్న ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అక్రమ తవ్వకాలను అధికారులు అరికట్టకపోతే రానున్న రోజుల్లో నిరసనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లా రుచిత్, మాదాసు వినయ్, సుగ్గున పవన్ కుమార్, కోన హరీష్, తాడికొండ సాయి తేజ, లంక త్రినాథ్ అడ్డుకున్నారు.

20,21 తేదీల్లో గ్రీన్ స్కూల్‌లో

రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ నెల 20, 21వ తారీకుల్లో స్థానిక పోరంకిలో గల గ్రీన్ స్కూల్ లో ఆంధ్రప్రదేశ్ అండర్ 17 స్టేట్ చెస్ టోర్నమెంట్ జరుగుతుందని గ్రీన్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.సాయి అపర్ణ తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పోటీలు నిర్వహణ అనంతరం ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేవారు ఈ నెల 17వ తేదీ లోపు తమ పేర్లను www.aporg.com లో సాయంత్రం ఐదు గంటల లోపు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 97 0077 5 220/ 92 47153387 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎం ఎం ఫణి కుమార్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సెక్రటరీ భీమారావు, ఎన్టీఆర్ డిస్టిక్ చెస్ అసోసియేషన్ సెక్రెటరీ ఎం.రాజీవ్, కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎం ఎం ఫణి కుమార్ పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

సిపిఎం కార్పొరేటర్ సత్యబాబు డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొంతకాలంగా నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విఎంసి అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం 50 వ డివిజన్ కార్పొరేటర్ బి.సత్యబాబు గొల్లపాలెం గట్టు ప్రాంతంలో మంచి నీరు సరఫరా సమస్యలను తెలుసుకుంటూ డివిజన్‌లో పర్యటించారు. మంచినీటి రిజర్వాయర్లు సక్రమంగా నిండడం లేదని, మంచి నీరు సరఫరా తక్కువగా ఉంటుందని తెలిపారు. మంచినీరు రంగు మారి పసుపు పచ్చగా ఉంటున్నాయని, పైపు లీకేజీలు వలన మురుగునీరు వస్తున్నట్లు చెప్పారు. పాడైపోయిన బోరింగ్ లు రిపేర్లు చేయాలని, మార్పు చేయాలని డిమాండ్ చేశారు. వేసవికాలంలో మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. సత్యబాబు మాట్లాడుతూ వేసవిలో మంచి నీరు సరఫరా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమిషనర్‌కి, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మంచినీటి సమస్య ఇబ్బందులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

స్థానికులతో మాట్లాడుతున్న బోయి సత్యబాబు

తెలుగు రాష్ట్రాల స్థాయి కవితల పోటీల్లో

నగర కవి రాజశేఖర్‌కు ప్రత్యేక బహుమతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలోని పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల కవితల పోటీల్లో విజయవాడ పశ్చిమలోని భవానీపురానికి చెందిన కవి పాణిగ్రాహి రాజశేఖర్‌కు ప్రత్యేక బహుమతి లభించింది. ఉగాది వేడుకల్లో భాగంగా బుధవారం జరిగిన సంబరాల్లో కవితల పోటీల విజేతలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, కవి పాణిగ్రాహి రాజశేఖర్ రాసిన 'చౌర్యం.. మీకెంత ధైర్యం' శీర్షికతో రాసిన కవితకు ప్రత్యేక బహుమతి లభించింది. పాల్వంచలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో పాణిగ్రాహి రాజశేఖర్‌కు ప్రోత్సాహక నగదు బహుమతితో పాటు మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు సాహితీ వేత్తలతో పాటు పాల్వంచకు చెందిన ప్రముఖులు, అధికారులతో పాటు పరిషత్ కార్యదర్శి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

కవిని సన్మానిస్తున్న దృశ్యం

శ్రీరాం కుటుంబానికి రాధా పరామర్శ

జగ్గయ్యపేట: టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కుటుంబాన్ని వంగవీటి రాధా, బొమ్మసాని సుబ్బారావు పరామర్శించారు. సక్కుబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాం తాతయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నగరంలో 'లవ్ మౌళి' చిత్ర బృందం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో హీరో నవదీప్ సందడి చేశారు. లవ్ మౌళి చిత్రం ప్రమోషన్‌లో భాగంగా గాంధీనగర్ లోని రాజ్ యువరాజ్ థియేటర్ లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో హీరో నవదీప్ మాట్లాడుతూ లవ్ మౌళి చిత్రం ఈనెల 19న విడుదల కానుందని ఇందులో భాగంగా ప్రమోషన్ కార్యక్రమం విజయవాడ నగరం నుంచి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సినిమాకు సంబంధించి ట్రైలర్ను విజయవాడ నగరంలో రిలీజ్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ చిత్రంలో తన క్యారెక్టర్ చాలా భిన్నంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన ప్రేమ చిత్రాలు వేరు ఈ చిత్ర కథాంశం వేరని, యువతను ఈ చిత్రం కచ్చితంగా ఆకట్టుకుంటుందన్నారు... ప్రేమంటే ఏంటో తెలియని ఒక యువకుడికి ప్రేమ మాధుర్యం ఏంటో చాటి చెప్పే చిత్రం అని ఆయన వివరించారు.ప్రతి యువకుడికి నిజజీవితంలో జరిగే సన్నివేశాలు ఈ చిత్రంలో ఉంటాయన్నారు. సినిమా 99 శాతం షుటింగ్ మేఘాలయ రాష్ట్రంలోనే చేసామని అసలు మన ఇండియాలో ఆ రేంజ్ లొకేషన్స్ ఉన్నాయా అని ఆశ్చర్యపోయామన్నారు . అక్కడ ఫస్ట్ షుట్ చేసిన తెలుగు సినిమా ఇదేఅని చెప్పారు.బాలీవుడ్ ఒక సినిమా చేసింది. తమిళ్ లో రెండు మూడు సినిమాలు మేఘాలయాలో కొన్ని ప్రదేశాల్లో కొంత భాగం షుట్ చేసాయి. కానీ మొత్తం సినిమా షుట్ మేఘాలయాలో ఇండియా వైడ్ చూసుకున్నా మాదే మొదటి సినిమా అని తెలిపారు. ఈ చిత్రంలో ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ రాసిన పాటలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ ప్రేక్షకులు తప్పక వీక్షించి ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం హీరోయిన్ ఫంకూరి గిద్వానీ మాట్లాడుతూ తెలుగులో తాను నటించిన మొదటి చిత్రం లవ్ మౌళి అని ఈ చిత్రంలో తన క్యారెక్టర్ ప్రేక్షకులకు నచ్చుతుందన్నారు. హీరో హీరోయిన్స్ మధ్య వచ్చే రొమాన్స్ సన్నివేశాలు ప్రేక్షకులను రంజింపచేస్తాయన్నారు. అనంతరం సినీ గేయ రచయిత

అనంత్ శ్రీరామ్ మాట్లాడుతూ దర్శకుడు అవనీంద్ర కోరిక మేరకు మేఘాలయకు వెళ్లామని, ఈ చిత్రానికి సంబంధించిన పాటలన్నీ ఆ ప్రాంతంలోనే చిత్రీకరించినట్లు తెలిపారు. ప్రతి పాట ప్రేక్షకుడి హదయాన్ని హత్తుకునే విధంగా ఉంటుందన్నారు. దర్శకుడితో పాటు తాను ప్రతి లొకేషన్‌కు వెళ్లినట్లు, ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు చాలా చక్కగా చిత్రీకరించినట్లు తెలిపారు. నటి భావన మాట్లాడుతూ లవ్ మౌళి చిత్రంలో తాను హారిక అనే క్యారెక్టర్‌లో నటించానని తనకు హీరో నవదీప్‌కు మధ్య జరిగే రొమాన్స్ సన్నివేశాలు ప్రేక్షకులను ఉర్రూతలిస్తాయని ఆమె పేర్కొన్నారు.

పలుచోట్ల జ్యోతిరావుపూలే జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : దేశంలో అక్షర జ్యోతిని వెలిగించిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి గురువారం ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దేశానికి మహాత్మ పూలే అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఫ్రోజ్, ఉమ్మడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ బార్ అసోసియేషన్ హాల్లో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు నిర్వహించారు. నందిగామ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అద్దంకి మణిబాబు ఆధ్వర్యంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు కాట్రా సత్యనారాయణ, కన్నెగంటి జీవరత్నం, ఏజిపి మట్టా ప్రసాద్, వరదబోయిన విజయ్ కుమార్, గుర్రాల వెంకటరత్నం, కర్ల నాగభూషణం, కొమ్మినేని మౌలేశ్వరరావు, ముళ్ళపాటి అశోక్ తదితరులు పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. న్యాయవాదులు మాట్లాడారు. పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు .

రెడ్డిగూడెం : రెడ్డిగూడెంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైసిపి, టిడిపి, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ కార్యాలయాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 'ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్'లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం తిరువూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని తిరువూరులో గురువారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్ర్యమంలో తిరువూరు నియోజకవర్గ అధ్యక్షుడు దండుగల శివశంకర్, జిల్లా గౌరవాధ్యక్షుడు కాలసాని గోపాల నాగేశ్వరరావు, మండల కమిటీ అధ్యక్షుడు మాయిరి వెంకటరమణ, తదితరలు పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. **మైలవరం :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని గురువారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో, టిడిపి కార్యాలయంలో జ్యోతిరావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **భవానీపురం :** పశ్చిమ భవానీ పురంలో ఎపి పిటిడిబిసి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్పి శేషగిరిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. **జగ్గయ్యపేట:** సమాజంలో అణగారిన అభ్యున్నతి కోసం పోరాడిన నవయుగ వైతాళికుడు సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో మనం అంతా ముందుకు వెళ్దామని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పులే జయంతి వేడుకలు గురువారం పట్టణంలోని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విజయవాడ రోడ్డు కమల సెంటర్ నందు ఉన్న ఆయన విగ్రహానికి సామినేని ఉదయభాను పలువురు బీసీ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు. **విస్సన్నపేట :** మండల జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి మెర్సి వనజాక్షి రాజేష్ దంపతులు, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, మసీదు కమిటీ అధ్యక్షులు బాజీ బాబా తదితరులు పాల్గొన్నారు. బహుజన దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

విజయవాడలో నివాళులర్పిస్తున్న ఎంఎల్ఏ విష్ణు

తిరువూరులో నివాళులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.